01ATP22F_01ATP22F.qxd 22-11-2023 PM 10:58 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 23 నవంబర్ 2023 పేజీలు : 04

# ప్రపంచ మేటి విద్యాసంస్థల సరసన సత్యసాయి విద్యాలయాలు

- మానవాళికి సత్యసాయి సేవలు ఆదర్శం
- సాయిమార్గంలో నడిచి ఉన్నత శిఖరాలకు చేరాలి
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



స్నాతకోత్సవంలో మాట్లాడుతున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచంలోని మేటి విద్యాసంస్థల సరసన భగవాన్ సత్యసాయి విద్యాలయాలు నిలుస్తాయని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. భగవాన్ సత్యసాయి బాబా 98వ జయంతి ఉత్సవాలలో భాగంగా శ్రీసత్యసాయి యూనివర్శిటీ 42వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బుధవారం ప్రశాంతి నిలయంలోని సాయిహీరా గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. తొలుత వివిధ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభకనబరచిన శ్రీసత్యసాయి విద్యాసంస్థల విద్యార్థులకు పట్టాలతో పాటు బంగారు పతకాలను రాష్ట్రపతి చేతుల మీదుగా అందజేశారు. రాష్ట్రపతి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి మరింత ఉన్నత శిఖరాలకుచేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, బాబా చేపట్టిన సేవలు ప్రపంచ మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. విద్యార్థులు సాయి చూపిన మార్గంలో నడిచి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. సత్యసాయి విద్యాసంస్థలు, నేటి విద్యావ్యవస్థకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. మానవతా విలువలు, ఆధ్యాత్మికతల కలబోతే ఈ అధునాతన సత్యసాయి


విద్యార్థులకు బంగారు పతకాన్ని బహూకరిస్తున్న దృశ్యం

విద్యాసంస్థలు అన్నారు. మానవ సేవే, మాధవ సేవ అని బోధించిన సత్యసాయి సేవలు అందరికీ ఆదర్శనీయమన్నారు. సత్య, ధర్మ, శాంతి, ప్రేమలైన బాబా బోధనలను అలవర్చుకొని విద్యార్థులు నిజజీవితంలో అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అందరం ఆధ్యాత్మిక చింతన, కరుణ, పరోపకారం కలిగి బాబా అడుగుజాడల్లో నడిచి భారతీయ విద్యావిధానంలో అనాదిగా అమలౌతున్న గురుకుల విద్యావిధానానికి మెరుగులు దిద్దుతూ నేటి సమాజ అవసరాల మేరకు మార్పులుచేసి నూతన గురుకుల విద్యావిధానాన్ని శ్రీసత్యసాయి విద్యాసంస్థలు రూపొందించబడ్డాయన్నారు. సత్యసాయి వర్శిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొ.బి.రాఘవేంద్రప్రసాద్, రాష్ట్ర స్త్రీ,శిశు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు ఎస్.నాగనందలతో పాటు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, తిప్పేస్వామి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,ఆర్‌డిఓ భాగ్యరేఖ తదితరులు పాల్గొన్నారు.

మానవతా విలువలు, ఆధ్యాత్మికత, శాస్త్రసాంకేతిక అంశాలతో కూడిన సమ్మిళిత విద్యావిధానాన్ని బోధిస్తూ అద్భుతమైన ఫలితాలతో ప్రపంచంలోనే మేటి విద్యాసంస్థల వరుసలో నిలిచాయన్నారు. ఈ విద్యాసంస్థలు ఉత్తమ ప్రమాణాలతోఆదర్శ విద్యను అందించడం హర్షణీయమన్నారు. అందుకే సత్యసాయి విద్యాసంస్థలు మానవతా విలువల నిలయాలుగా ఉన్నాయన్నారు. భగవాన్ సత్యసాయి బాబా ప్రజలకు విద్య, వైద్యం, మంచినీరు వంటి ఎన్నో సేవలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతితో పాటు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, శ్రీసత్యసాయి విద్యాసంస్థల ఛాన్స్‌లర్ చక్రవర్తి, రిటైర్డ్ ఐఎఎస్,




# సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న రాష్ట్రపతి

## - ఘనస్వాగతం పలికిన గవర్నర్ అబ్దుల్ నజీర్


సత్యసాయిమహాసమాధి వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము




విమానాశ్రయంలో రాష్ట్రపతికి ఘనస్వాగతం పలుకుతున్న గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రి ఉషశ్రీ-చరణ్, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు,

**పుట్టపర్తి, నవంబర్ 22, ప్రభాతవార్త** భగవాన్ సత్యసాయి బాబా 98వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీసత్యసాయి యూనివర్శిటీ 42వ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు వచ్చిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం శ్రీసత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. రాష్ట్రపతి ఒడిశలోని జహర్సుగూడా విమానాశ్రయం నుండి బయలుదేరి మధ్యాహ్నం 02:47 గంటలకు పుట్టపర్తి శ్రీసత్యసాయి విమానాశ్రయంకు చేరుకున్నారు. అక్కడ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర స్త్రీశిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర పంచాయతీ రాజ్ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్, అడిషనల్ డిజిపి లాఅండ్ఆర్డర్ విజయవాడ డా.శంఖబ్రత బఘ్చి, ఎన్‌సిసి గ్రూపు కర్నూలు గ్రూప్ కమెండర్ కర్నల్ యన్.రమేష్, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, అనంతపురం జిల్లా ఎస్‌పి అన్బురాజన్, హిందూపురం పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్, పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, ఎమ్మెల్సీలు షేక్ ముహమ్మద్ ఇక్బాల్, ఎస్.మంగమ్మ, భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, పుట్టపర్తి మున్సిపల్ ఛైర్మన్ తుంగా ఓబుళపతి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఎయిర్‌పోర్టు అధికారి సాయినాథ్, ఆర్‌డిఓ భాగ్యరేఖ, మిగతా 4 లో...




విమానాశ్రయంలో రాష్ట్రపతికి ఘనస్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి,ఆర్.జె.రత్నాకర్ దంపతులు, ఎంపి గోరంట్ల మాధవ్,

# విద్యార్థులు క్రమశిక్షణ, ప్రేమ, సాధన వంటి వాటిని అలవర్చుకోవాలి

## - రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్


స్నాతకోత్సవంలో మాట్లాడుతున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

**పుట్టపర్తిటౌన్, నవంబర్ 22, ప్రభాతవార్త** విద్యార్థులు తమ జీవితంలో ఎంతస్థాయికి ఎదిగినా క్రమశిక్షణ, ప్రేమ, సాధన వంటిని అలవర్చుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ విద్యార్థులకు సూచించారు. బుధవారం భగవాన్ సత్యసాయి బాబా 98వ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన ప్రశాంతి నిలయంలోని సాయిహీరా గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్‌లో సత్యసాయి యూనివర్శిటీ 42వ స్నాతకోత్సవంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ జీవితంలో చదువు ఎంత ముఖ్యమో క్రమశిక్షణకూడా అంతే ముఖ్యమని, సత్యసాయి బాబా ప్రేమతో ఎంతో సాధించారని, విద్యార్థులు కూడా ప్రేమ, సాధన వంటి వాటిని అలవర్చుకోవాలన్నారు. దేశానికి సేవలు అందించాలన్నా ఈ లక్షణాలు ఎంతో ముఖ్యమన్నారు. శ్రీసత్యసాయి బాబా విద్యాసంస్థల్లో నేటి ఆధునిక విద్యతో పాటు సమగ్ర సమైక్యతను నెలకొల్పే ప్రాచీన కాల గురుకుల విద్యావ్యవస్థను కూడా పాటిస్తున్నారన్నారు. విద్యార్థులకు జీవితంలో విలువలతో కూడిన విద్యను అందిస్తున్నారన్నారు. ప్రపంచమంతా వసుదైక కుటుంబమని, ప్రతి ఒక్కరూ సేవాగుణం కలిగి జీవించాలని సూచించారు. అలాగే విద్యార్థులందరూ ధర్మం, సత్యాన్ని పాటించాలని, ధర్మోరక్షితి రక్షితః అనే సిద్ధాంతాన్ని పాటిస్తూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలన్నారు. అలాగే బంగారు పతకాలు, డాక్టరేట్‌లు, డిగ్రీలు పొందిన విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.




# గవర్నర్‌కు ఘనస్వాగతం


గవర్నర్‌కు స్వాగతం పలుకుతున్న గవర్నర్ పి.అరుణ్‌బాబు

2లో...

# ఆటో ట్యాక్సీ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేసిన మాజీమంత్రి పల్లె


నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి పల్లె






# కేజీబీవీల లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయండి

## ఎస్వోలకు సమగ్రశిక్ష ఏపీసీ జె.వరప్రసాద్ రావు ఆదేశం


మాట్లాడుతున్న ఏపీసీ జె.వరప్రసాద్ రావు


సమావేశానికి హాజరైన ఎస్వోలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 22 ప్రభాతవార్త

నగరంలోని సమగ్రశిక్ష కార్యాలయంలో బుధవారం జిల్లాలోని 31 మండలాల కేజీబీవీల ఎస్వోలతో ఏపీసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీసీ జె.వరప్రసాద్ రావు మాట్లాడుతూ. ....కేజీబీవీలను ఏ లక్ష్యం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిందో ఆ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయా లని ఆదేశించారు. అందులో ఎస్వోల పాత్ర చాలా కీలకమన్నారు. శింగనమల కేజీబీ వీలో చాలా సమస్యలున్నాయని ఎస్పీడీ తనిఖీలో వెలుగులోకి వచ్చాయన్నారు. నేను ఇప్పటి వరకు తనిఖీ చేసిన కేజీబీవీల్లో మెనూ చార్టులు డైనింగ్ హాల్లో ఏర్పాటు చేశారని, వాటిని అందరికి కనిపిం చేలా బయట ఏర్పాటు చేయాలన్నారు. అలాగే కేజీబీవీలో పనిచ ేస్తున్న అందరి ఉద్యోగుల వివరాలను కూడా చార్టులో భయట ఏర్పాటు చేయాల న్నారు. అన్ని రకాల రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. హెల్త్ క్యాం పులు ఖచ్చితంగా నిర్వహించాలని, విద్యార్థులకు అవసర మయ్యే మందులను అందుబాటులో ఉంచుకో వాలన్నారు. సమగ్రశిక్ష జిల్లా కార్యాల యానికి పంపించే వివరాలను ఎస్వో సంతకంతో పంపాల న్నారు. టెన్త్, ఇంటర్ ఫలితాలు పెంపుకు ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. నాడు -నేడు, ఎస్ఎంఎఫ్ నిధులను ఏదానికి దానికే ఖర్చు చేసి బిల్లులు పంపించాలన్నారు. ఎస్వోలు నాడు-నేడు పనులపై బాగా అవగా హన పెంచుకోవాలన్నారు.

ఈ వారంలో ఆర్ఎఫ్ అమౌంట్ వస్తుందని, అందు వలన సంబంధిత పనులను త్వరగా పూర్తి చేసి బిల్లులను అప్లో డ్ చేయాల న్నారు. ఏ కేజీబీవీలోనైనా ఆర్వో ప్లాంటు పనిచేయ కపోతే ఆన్లైన్లో కంప్లైంట్ రైజ్ చేయాలన్నారు. అన్ని చోట్ల ఖచ్చితంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. టీచింగ్ ఉద్యోగులు అందరూ విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ వీడియోలను ఖచ్చితంగా చూసి అమలు చేయాలన్నారు. నోట్ బుక్స్ కరెక్షన్ చేయించాల్సి న బాధ్యత ఎస్వోలదేనన్నారు. మనం బాగా పనిచే స్తున్నామా? లేదా? అని మనకు మనమే ఆత్మ విమర్శ చేసుకో వాలన్నారు. నోట్ బుక్స్ కరెక్షన్ చేశారా? లేదా? అని త్వరలో జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. అన్ని కేజీబీవీల్లో సిసి కెమెరాలు బాగా పనిచ ేస్తున్నాయా? లేదా? అని చెక్ చేసుకోవాలన్నారు. ఐఎఫ్పి ఫ్యానల్స్ను వినియోగించాలని, అవి ఎక్కడైనా పనిచేయకపోతే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. గత మూడేళ్ల టెన్త్, ఇంటర్ ఫలితాలపై ఆరా తీశారు. ఈ సారి ఫలితాలు పెంపుకు కృషి చేయాలన్నారు. టాయిలెట్స్ను బాగా మెయింటినెన్స్ చేయాలన్నారు. ఎస్వో లు సిబ్బందితో బాగా కలిసి మెలసి ఉండాలన్నారు. ఏ ఉద్యోగి అయినా సెలవు పెడితే వారి స్థానంలో మరొకరిని ఏర్పాటు చేయాలన్నారు. త్వరలోనే పెండింగ్ డైట్ బిల్లులు, జీతాలు చెల్లిస్తామన్నారు. కేజీబీవీల్లో ఏమైనా సమస్యలు న్నాయా? అని ఏపీసీ అడగగా....పెద్ద పప్పూరు కేజీబీవీలో సిసి కెమెరాలు లేవని, మిగిలిన అన్ని కేజీబీవీల్లో తాజాగా సొంత ఖర్చులతో సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని, ఇందుకు సంబంధించిన బిల్లులు ఇంత వరకు రాలేదని, అలాగే పలు కేజీబీవీల్లో పలు సబ్జెక్టు టీచర్ల కొరత ఉందని, ఐఎఫ్పి ఫ్యానల్స్కు నెట్ సమస్య ఉందని, రెండు నెలల జీతాలు, డైట్ బిల్లులు రాలేదని, ఇంటర్ పరీక్షకు ఫీజు చెల్లించడానికి అమౌంట్ రాలేదని పలువురు ఎస్వోలు తెలియజేశారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఏపీసీ హామీ ఇచ్చారు. అంతకముందు ఏపీసీ కొత్తగా వచ్చిన సందర్భంగా ఆయనకు ఎస్వోలు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీసీడీవో మహేశ్వరి, ఏపీవో నారాయ ణస్వామి, సిఎంవో గోపాల్కృష్ణ, ఎస్వోలు పాల్గొన్నారు.

# కుల గణన కార్యక్రమం జాగ్రత్తగా నిర్వహించాలి

## కుల గణన శిక్షణలో సచివాలయ ఉద్యోగులకు,వలంటర్లీలకు తెలిపిన అధికారులు


మాట్లాడుతున్న ఎంఈఓ వెంకటస్వామి

అనంతపురం రూరల్,నవంబర్ 22 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలంలోని 35 గ్రామ సచివాలయ పరిధిలోని సచివాలయ ఉద్యోగులకు,వలంటర్లీకు ఏఎండి ఫంక్షన్ హాల్లో కుల గణన కార్యక్రమంపై అధికారులు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి మండల ప్రత్యేక అధికారి మల్లికార్జున,తహాశీల్దార్ విజయ లక్ష్మి, ఎంపిడిఓ వై.పుల్లయ్య,ఎంఈఓ వెంకట స్వామిలు శిక్షణ తరగతులు నిర్వహిం చి కుల గణనలో పాటించవలసిన జాగ్రత్తలు,కుల గణన ఏవిధంగా చేయాల్లో సచివాలయ ఉద్యోగులకు, వలంటర్లీకు సూచనలు, సలహాలు చేశారు. కుల గణన సమయంలో ఎస్సీ, ఎస్టీ,బిసి, మైనార్టీలు,ఓసిలలోని సబ్ క్యాస్టలను తప్పకుండా కుల గణన ఫారంలో ఖచ్చితంగా నమోదు చేసినప్పుడే మనం కుల గణనను ఖచ్చితంగా నిర్వహిన్నట్లు అవుతుందన్నారు.కావున కుల గణన సమయంలో జాగ్రత్తలు పాటించి ఏలాంటి తప్పులు జరగకుండా చూసుకోవాలని వారు సచివాలయ ఉద్యోగులకు, వలంట ర్లీకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు ముత్యాలరెడ్డి, అశోక్ బాబు, మహేశ్వరరెడ్డి, రామకృష్ణ, ప్రేమ్కుమార్, రమాదేవి, హిదయతుల్లా, సర్దార్ వలి, నరసింహరెడ్డి, మల్లికార్జునరెడ్డి, లక్ష్మి నారాయణ, సచివాలయ ఉద్యోగులు,గ్రామ వలంటర్లీ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్య భద్రతకు భరోసా జగనన్న ఆరోగ్య సురక్ష పథకం

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు


జగనన్న సురక్షలో వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు

అనంతపురం రూరల్,నవంబర్ 22 ప్రభాతవార్త:

రాష్ట్రంలోని పేద ప్రజల ఆరోగ్య భద్రతకు భరోసా జగనన్న ఆరోగ్య సురక్ష పథకమని ప్రజాప్రతినిధులు,అధికారులు తెలిపారు. బుధవారం అనంత రూరల్ మండలం సోమలదొడ్డి గ్రామంలో అధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి మల్లికార్జున, వైకాపా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్రెడ్డి, కార్యదర్శి మహేశ్వరరెడ్డి హజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లా డు తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం వైద్యానికి పెద్ద పీట వేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పకే ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మక చర్య లు చేపట్టారు. తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా కనీవినీ ఎరుగనిరీతిలో జగనన్న ఆ రోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మండల వ్యాప్తంగా ప్రతి ఇంటికి వైద్య సిబ్బంది సందర్శించి బీపి,షుగర్, లాంటి పరీక్షలు చేస్తూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్స అందివడం జరుగుతుండడంతో ప్రజల నుంచి విశేష స్పందన వస్తు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రజల ఆరోగ్యంపై ఇంత శ్రద్ద వహించలేదని జగనన్నకు రుణ పడి ఉంటామంటూ హర్షం వ్యక్తం చేయడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపులు 500 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వారి అందరికి తగిన మందులు అంద జేయడం జరిగిందని మండల వైద్యాధికారి మనోజ్ తెలిపారు. ఈ కార్య్ర కమంలో,వార్డు సభ్యులు ,విఆర్ఓ నాయకులు,సచివాలయ కన్వీనర్లు, డాక్టర్లు, సచివాలయ ఉద్యోగులు, ఐసిడిఎస్ సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏఎన్ ఎంలు, లంటర్లీ,్ర పజలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన డిప్యూటీ డీఈవోలు బాధ్యతలు స్వీకరణ



నూతన డీవైఈవోలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎంఈవోలు, హెచ్ఎంలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 22 ప్రభాతవార్త

అనంతపురం నూతన డిప్యూటీ డీఈవో శ్రీనివాసరావు, గుత్తి నూతన డిప్యూటీ డీఈవో శ్రీదేవి బుధవారం డీఈవో వి.నాగరాజును మర్యాద పూర్వకంగా కలిసి వారి కార్యాలయాల్లో బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు అనం తపురం డిప్యూటీ డీఈవోగా పని చేసిన చిలమత్తూరు ఎంఈవో పద్మప్రియ నూతన డిప్యూటీ డీఈవోలకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే నూతన డిప్యూటీ డీఈవోలకు డిసిఈబి సెక్రెటరీ పురుషోత్తం బాబు, పెద్దవడగూరు ఎంఈవో-2 గురుప్రసాద్, పెద్దపప్పూరు ఎంఈవో-2 ఓబుళపతి, బికెఎస్ ఎంఈవో-2 లింగ నాయక్, కంబదూరు ఎంఈవో-1 విజ యకుమారి, ఎంఈవో-2 మదన్మోహన్, గార్లదిన్నె ఎంఈవో తారా చంద్ర నాయక్, మరి కొందరు ఎంఈవో -1లు, ఎంఈవో-2లు, పలువురు హెచ్ఎంలు, సిబ్బంది పుష్పగుచ్ఛంలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బిజెపి నుంచి పలు కుటుంబాలు టిడిపిలో చేరిక

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మాజీ మంత్రి పరిటాల సునీత


టిడిపిలోకి చేరిన వారిని ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గం అనంత రూరల్ మండలం పాపంపేట గ్రామం విద్యారణ్య నగర్కు చెందిన బిజెపి నాయకురాలు రంగమ్మ ఆమె మద్దతుదారులైన సురేష్, నవీన్,చిరంజీవి లు మాజీ మంత్రి పరిటాల సునీత సమక్షంలో టిడిపిలో చేరారు. వీరి అందరికి పరిటాల సునీత పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి పాపంపేట విద్యారణ్య నగర్లో టిడిపి బలోపేతంకు కృషి చేయాలని ఆమె పార్టీలోకి చేరిన వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్, ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజినేయులు,యాదవ సాధికార సమితి రాప్తాడు నియోజకవర్గ అధ్యక్షులు బిల్లా నాగరాజు,మాజీ మండల కన్వీనర్ జయకృష్ణా,కుమ్మర రామాంజినేయులు,అధిక సంఖ్యలో టిడిపి, నాయకులు,కార్యకర్తలు,మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

# కొర్రకోడు గ్రామంలో ఊపందుకున్న ఆంధ్రప్రదేశ్కు జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమం


వైఎస్ఆర్ సిపి జెండాను ఆవిష్కరిస్తున్న బైరెడ్డి రామచంద్రారెడ్డి

కూడేరు, నవంబర్ 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని కొర్రకోడు గ్రామ సచివాలయం పరిధిలో సర్పంచు చంద్రశేఖర్ యాదవ్ ఎంపిటిసి శివా లాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా మండల అధ్యక్షులు ఎం. నారాయణరెడ్డి పార్టీ అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి సింగల్ విండో అధ్యక్షులు వడ్డే గంగాధర్ జనరల్ సెక్రెటరీ కుమ్మరి రామ్మోహన్, తోపుదుర్తి రామాంజినేయులు పాల్గొన్నారు. మొదటి సంక్షేమ పథకాలు డిష్ ప్లే బోర్డును ఆవిష్కరణ చేశారు. అనంతరం బస్టాండ్ దగ్గర వైఎస్ఆర్సిపి జెండాను ఎగురవేశారు. అనంతరం ప్రతి ఇంటికి పోయి గత ప్రభుత్వంకు జగన్ మోహన్రెడ్డి ప్రభుత్వంకు తేడా గమనించగలరని కోరారు. మరల సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరల జగన్మోహన్రెడ్డిని ముఖ్యమంత్రిని చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కన్వీనర్ అవిలిగొండ చంద్రశేఖర్, సెక్రెటరీ వెంకటరామిరెడ్డి, గొల్ల ధనుంజయ, ఈడిగ ప్రభాకర్ బెస్త చౌడప్ప, ముక్క వెంకటేష్, లాలెప్ప, ఓబుళరెడ్డి, మనోజ్తోక నాగా ర్జున, గిత్త కంటెన్న, బోయ సుబ్రహ్మణ్యం, కురుబ సిద్దప్ప, తలారి కుంటెన్న అండ్లకురప్ప, శివ, దివాకర్, గణేష్, మంజునాథరెడ్డి, శ్రీకాంత్, రాజప్ప తదితరులు పాల్గొన్నారు.

# రక్తదనాం చేయడమంటే ప్రాణధానం చేయడమే

## - రక్తదానం శిబిరంలో పెద్ద ఎత్తున పాల్గొన్న యువత


రక్తదానం చేసిన సర్టిఫికెట్లను చూపుతున్న యువత

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 22 ప్రభాతవార్త

వికసిత భారత సంకల్ప యాత్ర, జాతీయ సమాఖ్య వారో త్సవాలలో భాగంగా నెహ్రూ యువ కేంద్రం అనంతపురం, భారత ప్రభుత్వం, ప్రగతి పథం యూత్ అసోషియేషన్, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారు ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ వారితో సంయుక్తంగా స్థానిక రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముక్య అతిథిగా ఐక్యరాజ్య సమితి అవార్డు గ్రహీత బిసాటి భరత్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత కె.జయ మారుతి, రాఘవేంద్ర యాదవ్, బి.పవన్కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ విష్ణు ప్రియ, రామకృష్ణ, స్ఫూర్తి సేవా సంస్థ సభ్యులు జయరామప్ప పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ముఖ్యంగా యువత రక్తదానంపై అవగాహన పెంచుకుని ప్రతి మూడు నెలలకోసారి రక్తం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి పథం యూత్ అసోషియేషన్ కార్యదర్శి వై.పవన్ సభ్యులు తుకారం, సంతోష్నాయక్, గణేష్, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు నందిత, కీర్తి, స్వప్న, రెడ్ క్రాస్ సంస్థ సిబ్బంది, యువత పాల్గొన్నారు.

# సాఫ్ట్ వేర్ ఇంజనీర్పై దాడి చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలి

అనంతపురం క్లాక్టవర్,నవంబర్ 22,ప్రభాతవార్త: జేఎన్టీయూ కాలేజ్ గ్రౌండ్లో వాకింగ్ చేస్తున్న సాఫ్ట్ వేర్ ఉద్యోగి చంద్రశేఖర్ రెడ్డి పై దాడి చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది. తాడిపత్రికి చెందిన సెబ్ పోలీసులు చంద్రశేఖర్రెడ్డిని దొంగగా అనుమానించి గాయపరిచి పారిపోవడాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ విమర్శించారు. సరైన సమాచారం లేకుండా పౌరులపై ఈ రకంగా వ్యవహరించడం పోలీసన వ్యవస్థకు మచ్చగా ఉంటుందన్నారు .పోలీసుల దాడిలో గాయపడిన చంద్రశేఖర్ రెడ్డికి జిల్లా పోలీసులు ఉన్నతాధికారులు స్పందించి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

# రజకులకు ఉచిత బోరు

## - ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి


బోరు వేస్తున్న దృశ్యం

శింగనమల, నవంబర్ 22 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని గార్లదిన్నె మండలం కమలాపురం రజకులు దోబి ఘాట్కు బోరు సౌకర్యం కల్పించా లని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతిని కోరడం జరిగింది. ఇందుకు ఆమె తక్షణమే స్పందించి బుధవారం బోరు వేయించారు. అడిగిన వెంటనే తమ సమస్యను పరిష్కరించినందుకు రజకు లు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# సాహిత్యం చదివితే సంస్కారం.. చైతన్యం పెరుగుతాయి


మాట్లాడుతున్న వైస్ ప్రిన్సిపాల్ ఆశావాది శశాంక మౌళి

అనంతపురం, నవంబర్ 22 ప్రభాతవార్త బ్యూరో

సుప్రసిద్ధ క థా నవలా రచయిత డాక్టర్ శాంతి నారాయణ సాధన నవలా పరిచయ సభకు అధ్యక్షతన వహించిన ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్రెడ్డి సాహిత్యం చదివితే మనిషిలో సంస్కారంతో పాటు చైతన్యం పెరుగుతు ందన్నారు. అనంతపురం ప్రభుత్వ కళాశాల (స్వ) ఆంధ్ర భారతి సౌజన్యంతో ఏర్పాటు చేసిన సాధన నవలా పరిచయ సభలో రాచపాళెం ప్రసంగిస్తూ.. ఒక రావి విత్తనం, రాతిపగ్గెలో మొలకెత్తి మహా వృక్షమైనట్లు శాంతి నారాయణ, వ్యవసాయ కూలి కుటుంబంలో పుట్టగొప్ప సాహిత్య వృక్షమైన విధానం ఈ నాటి గ్రామీణ, పేద విద్యార్థులకు గొప్ప స్ఫూర్తి దాయకమని, సాహిత్యంపై ఎన్నో పరిశో ధన సిద్ధాంత గ్రంథాలు వచ్చాయని, అనంత నవలా సాహిత్యంలో వరచ్చిన గొప్ప నవల సాధన, సమకాలిన రాయలసీమ సాంఘీక రాజకీయాంశాలను చిత్రీకరించిందని కొనియాడారు.

సభకు ముఖ్య అతి థిగా వచ్చిన వైస్ ప్రిన్సి పాల్ ఆశావాది శశాంక మౌళి మాట్లాడుతూ.. శాంతి నారాయణ నేపథ్యంలో సాధన నవల రావారో వివరించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న తెలుగు శాఖాధిపతి డా.విజయ్ కుమార్, ప్రసంగిస్తూ, బాల్యంలో తగిలిన గాయాలను తానే మాన్పుకుంటూ ఎంతో ఎత్తుకు ఎదిగిన అనంత పు రం సాంస్కృతిక సేనాని శాంతి నారాయణ అని కొనియాడారు. గౌరవ అతి థిగా పాల్గొన్న సుప్రసిద్ధ నవలా రచయిత బండి నారాయణ స్వామి, రాయల సీమ నేపథ్యలో చరిత్రను తెలుపుతూ, రాయలసీమ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ వలసిన ఆవశ్యకతను వివరించారు. సాధన నవలను, ప్రధాన వక్తగా డా.నాగే శ్వరాచారి, కళాశాల విద్యా ర్థుల హృదయాలకు హత్తుకునేలా చా లా ఉదా త్తమైన రీతిలో పరి చయం చేశారు. రాయల సీమకు చెందిన ఒక పరిశోధక విద్యా ర్థినికి కోస్తా ప్రాంతానికి చెందిన ఒక పరిశోధక విద్యార్థికి మధ్య కొనసాగి ప్రేమ కథ వెంట నడిచిన ఒక శతాబ్ద కాల రాయలసీమ సాంఘీక, చారిత్రక రాజకీయాం శాలు, రాయలసీమ వెనుక బాటు తనానికి ఏ విధంగా కారణమయ్యాయో శాంతి నారాయణ ఈ నవల లో ప్రతిభా వంతంగా చిత్రించారు. ఈ నవలను రెండు మూడు కోణాలలో పరిశోధక విద్యార్థులు పరిశోధన చేయవచ్చునని వ్యాఖ్యానించి విద్యార్థులను ఆకట్టుకున్నాడు డా.నాగేశ్వరాచారి. రచయితగా తన స్పందన తెలియజేస్తూ శాంతి నారాయణ, ఈ శప్త భూమిలోని జీవితమే తనతో ఈ నవలను రాయించిందని, ఈ ప్రాంత దౌర్భాగ్య స్థితికి కారకులైౌన పాలకులను సమాజం క్షమించదని, ఈ నేలలో పుట్టి మహోన్నతులైన రాజ కీయ నాయకులు ఈ ప్రాంతపురోభివృద్ధిని పట్టించుకోలేదని వాపోయాడు. డా.అంకే శ్రీనివాస్ స్వాగత వచనాలతో దాసరి ఆదినారాయణ ఉద్దీపన గీతంలో ప్రారంభమైన సభ, డాక్టర్ యోగేశ్వరనాయుడు సమాపన వచనాలతో ముగిసింది.

# పొన్నవోలు సుధాకర్రెడ్డిపై కేసు నమోదు చేయాలి

## - ఉన్నత న్యాయస్థానాల తీర్పులను అగౌరవపరిచే విధంగా మాట్లాడడం సరికాదు - అడ్వకేట్ జనరల్గా రాజీనామా చేసి వైసీపీ కండువా కప్పుకో - బార్ షాపుల ముందు కాపలాగా ఉపయోగపడే ఉపాధ్యాయులు కులగణనలో పనికిరారా - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్


మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్

అనంతపురం, నవంబర్ 22 ప్రభాతవార్త బ్యూరో

చంద్రబాబు బెయిల్పై హై కోర్టు తీర్పును విభేదిస్తే సామాన్యులకు న్యాయ స్థానాలపై ఎలాంటి అభిప్రాయం ఉంటుందో అర్థం చేసుకోవాలని అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్రెడ్డి హైకోర్టుపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ బుధవారం సిపిఐ కార్యాలయంలో మీడియా సమావేవం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్రెడ్డి స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబునాయుడు బెయిల్పై హైకోర్టు ఇచ్చిన తీర్పును విభేదిస్తూ మాట్లాడిన మాటలు అభ్యంతరకరమని, ఆయన ప్రభుత్వ ఉద్యోగిలా కాకుండా వైఎస్ఆర్ సిపి అభిమానిగా కోవర్టుగా న్యాయస్థానాలపై వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు.

తీర్పు సంతృప్తి కానీ పక్షంలో సుప్రీం కోర్టుకు వెళ్లాలి కానీ న్యాయ స్థానాలకు కించపరిచేలా చట్టాలపై ప్రజల్లో చులకన భావన ఏర్పడేలా మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి మరీ మాట్లాడం సరికాదని అన్నారు. అంతగా వైఎస్ఆర్ ప్రభుత్వంపై నీకు అభిమానం ఉంటే అడ్వకేట్ జనరల్ పదవికి వెంటనే రాజీనామా చేసి వైఎస్ఆర్సిపి కండువా కప్పుకో వాలని హెచ్చరించారు. రాజ్యాంగ సూత్ర ఆలకు వ్యతిరేకంగా మాట్లాడిన సుధాకర్రెడ్డిపై కేసు నమోదు చేయాలని గుంతకల్లు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో సిఐ రామ సుబ్బయ్యకు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఓటర్ల నమోదు, కులగణన, వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వ జీతాలతో నియ మించుకున్న ప్రైవే టు సైన్యం వాలెంటీర్లతో కాకుండా అను భవం విద్య విజ్ఞానం కలిగిన ఉపాధ్యాయులనే నియ మించే విధంగా ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులను బార్ షాపుల దగ్గర కాపలాగా పెట్టే ప్రభుత్వం బాధ్యతయుతమైన చరిత్ర పుటల్లో నిలిచిపోయే కుల గణనలో పనికిరారా అని మండి పడ్డారు. ఈ కార్యక్ర మంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.గోవిందు, సిపిఐ నియో జకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సహాయ కార్యదర్శి మహేష్, పట్టణ కార్యదర్శి గోపినాథ్, సహాయ కార్య దర్శి ఎస్ఎండి గౌస్, మండల కార్యదర్శి రామురాయల్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో చంద్రబాబును మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందాం

## - తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు


బాబుషూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నేతలు

శింగనమల, నవంబర్ 22 ప్రభాతవార్త

రానున్న సాధారణ ఎన్నికల్లో మరోసారి టిడిపి అదినేత నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేసుకుందామని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం మండల పరిది లోని గురుగుంట్ల గ్రామంలో అనంతపురం టిడిపి అద్యక్షులు కాలవ శ్రీనివాసులు, ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు ఆదేశాల మేరకు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెం టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయ కులతోపాటు జనసేన పార్టీ మండల కన్వీనర్ తోటా ఓబులేసు హాజర య్యారు. ఈ సందర్భంగా దండు శ్రీనివాసులు మ ఆట్లాడుతూ. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు ముఖ్యంమత్రి కావాలని కార్య కర్తలకు పిలుపు నిచ్చారు. అనంతరం గ్రామం లోని ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో టీడిపి మండల నాయకులు, కార్యకర్తలు, ్రపజా ్రతి నిదులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపి తలారి రంగయ్య


కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి తలారి రంగయ్య

అనంతపురం, నవంబర్ 22 ప్రభాతవార్త బ్యూరో

కేంద్ర గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్ శాఖ పార్ల మెంటరీ స్టాండింగ్ కమిటీ కర్ణాటక రాష్ట్ర పర్యటనలో భాగంగా నేడు బెంగుళూరులో బ్యాంకర్లు, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో నిర్వహించిన సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర,గ్రామీ ణాభివృద్ధి శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, అనంతపురం పార్లమెంట్ సభ్యులు డా.తలారి రంగయ్య. ఈ సమావేశంలో కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం అదనపు ప్రధాన కార్యదర్శి, ఉమా మహదేవన్, కెనరా బ్యాంక్ ఎండి అండ్ సిఇఓ సత్యనారాయణ, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు (ఎంపిలు) తదితర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# ఆర్బికె కేంద్రంలో మట్టి నమూనా ఫలితాలపై శిక్షణ కార్యక్రమం


మట్టి నమూనా ఫలితాలపై వివరాల వెల్లడిస్తున్న మద్దిలేటి

కూడేరు, నవంబర్ 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని రైతు భరోసా కేంద్రం కూడేరులో ఏటి ఎంఎ/డిఆర్సి ప్రాజెక్ట్ డైరెక్టర్ మద్దులేటి మండల ఆర్బికె రైతులను ఉద్దేశించి మట్టి నమూనా ఫలితాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దులేటి మాట్లాడుతూ.. రైతుల పంట పండించే నేలకు ప్రాణ ముందని, దానికి మూలం భూమిలో ఉన్న సేంద్రీయ కర్బనం ముఖ్యమని తెలి యజేశారు. సేంద్రీయ కర్బనం భూమిలో భూమికి, పంటలకు మేలు చేసే లక్షల సూక్ష్మ జీవులు వృద్ధి చెంది పంట దిగుబడులు గణనీయంగా పెరుగు తాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఏఓ విజయ్కుమార్, ఏఈ ఓ శైలజ, ఏటిఎం అనురాధ, ఆర్బికె సిబ్బంది రాజునాయక్ గిరిష్కుమార్రెడ్డి, ఎంపిఈఓ నస్రీన్, ఏపి సీఎం సిబ్బంది, రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కులగణన సర్వేపై శిక్షణ తరగతులు


మాట్లాడుతున్న ఎంపిడిఓ నిర్మలాకుమారి

శింగనమల, నవంబర్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం కులగణన సర్వే పై గ్రామ సచివాలయ సిబ్బంది, వాలెం టీర్లకు మండల స్థాయి సూపర్వైజర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్య క్రమా నికి తహాశీల్దారు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మలాకుమారి, ఏఎస్ఓ నాగలక్ష్మిలు ముఖ్య అతి థిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 27 వ తేది నుంచి కులగణన కార్యక్రమం మొదల వుతుందని కుల గణన సర్వే పకడ్బందీగా చేపట్టాలన్నారు. సర్వే విషయాలపై లైవ్లో చూపించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, గ్రామ వాలెంటీర్లు పాల్గొన్నారు.

# రెండు ఎలక్ట్రికల్ వాహనాలను వితరణ చేసిన యుబిఐ


యుబిఐ అందజేసిన విద్యుత్ వాహనం

అనంతపురం కల్చరల్, నవంబర్ 22 ప్రభాతవార్త

నగరంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాల యము, సామాజిక సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయంకు 8 సీట్ల సామర్థ్యం కల ఎలక్ట్రిక్ వాహనములు రెండింటిని విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్లర్ రామకృష్ణారెడ్డికి అందజేశారు. ఈ వాహనములను విద్యార్థులు, ప్రొఫెసర్స్, రీసెర్చ్ స్కాలర్స్ విశ్వవి ద్యా లయములో వాడుకోవడానికి వితరణ చేయడం జరిగిందని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ జితేంద్రకుమార్ మిశ్రా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారి థామస్, విశ్వవిద్యాలయ అద్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికను హింసించిన పబ్లిక్ప్రాసిక్యూటర్ను కఠినంగా శిక్షించాలి - బిజెపి నేతలు డిమాండ్


బాధిత చిన్నారి కుటుంబీకులను పరామర్శిస్తున్న బిజెపి నేతలు

అనంతపురం సిటీ, నవంబర్ 22 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో మైనర్ బాలికను పనిలో పెట్టుకోవడమే కాకుండా, తీవ్రంగా హింసించిన పబ్లిక్ప్రాసిక్యూటర్ దంపతులను కఠినంగా శిక్షించాలని బిజెపి మైనార్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు ఇలియాజ్ డిమాండ్ చేశారు. నగరంలో రెవెన్యూ కాలనీలో నివశిస్తున్న పబ్లిక్ప్రాసిక్యూటర్ తమ ఇంటిలో పని చేస్తున్న మైనర్ బాలికను చిత్రహింసలకు గురి చేయడంతో బాధిత చిన్నారి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. బాధిత చిన్నారిని బిజెపి మైనార్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు ఇలియాజ్ బిజెపి జజల్లా అధ్యక్షులు సంది రెడ్డి శ్రీ నివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్రెడ్డితో కలిసి పరామ ర్శిం చారు. జరిగిన సంఘటనలో బాధిత చిన్నారి తల్లిని వారు అడిగి తెలుసు కున్నారు. మెరుగైన వైద్యసేవలు అందించేలా చూడాలని వారు ఈసందర్భంగా వైద్యులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాధ్యతా యుమైన పబ్లిక్ప్రాసిక్యూటర్ పదవిలో ఉన్న దంపతులు 13 ఏళ్ల చిన్నారి బాలికను పనిలో పెట్టుకోవడమే కాకుండా చిత్రహింసలకు గురి చేయడం అమానవీయమైన ఘటన అన్నారు. ఇందుకు బాద్యులైన పబ్లిక్ప్రాసిక్యూటర్ దంపతులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవినేని లక్ష్మీదేవి, చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి మల్లిక, అంజిబాబు, నాగరాజు, జయలక్ష్మి, బాబాఫక్రుద్దీన్, బాబావలి, హర్షద్, మెహబూబ్, అరీఫ్, వెంకటేష్, చిన్న, లింగ, గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్కె యూనివర్శిటీలో వైఎస్ విగ్రహం ఎందుకు?

అనంతపురం క్లాక్టవర్,నవంబర్ 22,ప్రభాతవార్త: ఎస్కె యూనివర్శిటీలో మాజీ ముఖయ మంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయాల్సి న అవసరం ఏమిటో ప్రభుత్వం జవాబు చెప్పాలని సిపిఎం ప్రశ్నించింది. అన్ని భావాలకు,ఆలోచనలకు నిలయంగా ఉండాల్సి న యూనివర్శిటీని వివాదాలకు కేంద్రంగా వి.సి మారుస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ విమర్శించారు. గతంలో యాగం చేయాలని ప్రయ త్నించడం,ఇప్పుడు రాజశేఖర్ విగ్రహం ఏర్పాటు చేయడం ఏ ప్రయోజనాల కోసమని ప్రశ్నించారు. స్ఫూర్తిదాతలుగా ఉండే మేధావులు,జాతీ యోద్యమ నాయకులు,సంఘసేవకుల విగ్రహాలు ఏర్పాటు చేస్తే విద్యార్థు లకు,యూనివర్సి టీకి ప్రయోజనకరంగా ఉంటుంది. వందిలాది అధ్యాపక పోస్టులు ఖీళీగా ఉన్నా కొన్ని విభాగాల్లో ఒక్క విద్యార్థి లేకపోయినా స్పంది ంచని వైస్ ఛాన్స లర్ విద్యాయేతర కార్యక్రమాలకు అతిగా ప్రాధాన్యత ఇస్తున్నారు. యూనివర్సి టీలో కనీసం ప్రజాస్వామ్య పరిస్థితులు కూడా లేకుండా చేశాడు. యూనివర్సి టీ సిబ్బందితో,విద్యార్థులతో చర్చించి యూని వర్సి టీ అభివృద్ధికి కృషి చేయాల్సి న వి.సి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. యూనివర్సి టీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాల్సి న ఎంపి,ఎమ్మెల్యేలు రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు మాత్రం సిద్దం కావడం సరికాదన్నారు. అన్నింటిని తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడాన్ని జిల్లా ప్రజలు హర్షించరని గుర్తించాలన్నారు.

04ATP22_04ATP22.qxd 22-11-2023 PM 10:59 Page 1



# మండల స్థాయిలోనే జగనన్నకు చెబుదాం
## - స్పందన గ్రీవెన్స్ అర్జీలను పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

బొమ్మనహాళ్, నవంబర్ 22 ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తోపాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డీఓ రాణిసుస్మిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి 70అర్జీలను స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో వచ్చిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ అర్జీలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తూ వారి జీవితాలలో వెలుగు నింపడమే లక్ష్యంగా మండల స్థాయి జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమం ఎనిర్వహించడం జరిగిందన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మండల స్థాయిలో ఏర్పాటుచేసి జిల్లా స్థాయి అధికారులు అందరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో వచ్చే సమస్యలను మండలస్థాయిలోనే పరిష్కరించేందుకు మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఏర్పాటుఉ చేశామ న్నారు. ఇప్పటికే జిల్లాలోని పలు మండలాలలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఉన్న అన్ని మండలాల్లోనూ జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఎలాంటి ఆలస్యం లేకుండా ఆయాశాఖల అధికారులఉ త్వరితగతిన పరిష్కరించాలని ఆమె


స్పందనలో అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్.


కలెక్టర్‌కు అర్జీలను సమర్పిస్తున్న లబ్దిదారుల

ఆదేశించారు. అర్జీలకు నాణ్యత కలిగిన పరిష్కారం చూపించాలని, ఎలాంటి పెండింగ్ ఉంచకుండా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ఈ భాగ్యరాజ్, డిఎస్ఓ శోభారాణి, వ్యవసాయ శాఖ జెడి ఉమా మహేశ్వరమ్మ, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజ్, డిఎంహెచ్ఓ డా.ఈబి దేవి, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, వికలాంగుల సంక్షేమశాఖ ఏడి రసూల్, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్‌రెడ్డి, బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రహ్మణ్యం, హెచ్ఎల్సీ ఎస్ఈ రాజశేఖర్, డిఈఓ నాగరాజ్, ఆర్ ఐఓ వెంకటరమణనాయక్, సర్వేఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రూప్లనాయక్, ఎల్డిఎం సత్యరాజ్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి మహమ్మద్‌రఫీ, కెఆర్పిపి తహసీల్దార్ మారుతి, వివిధశాఖల జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్చెల్సీ పై అంతులేని నిర్లక్ష్యం... మాజీ మంత్రి కాలవ విమర్శ

రాయదుర్గం, నవంబర్ 22 ప్రభాతవార్త:
తుంగభద్ర ఎగువ కాలవ నిర్వహణలో వైసీపీ ప్రభుత్వం అడుగడుగునా తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. బుధవారం ఆయన బొమ్మనహాళ్ మండల కేంద్రంలో విలేఖర్లతో మాట్లాడారు. హెచ్చెల్సీ కాలువ ఆధునీకరణ పనులను పూర్తిగా ఆపేసి, కొత్త టెండర్లను పిలవకుండా కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. నిన్నటి రోజున చిక్కణ్ణేశ్వర చెరువు వద్ద కణేక ల్లు-గంగలాపురం వంతెన నిలువునా కూలిపోయిందన్నారు. గతంలో ఉద్దేహాళ్-మల్లికేతి, దర్గాహోన్నూరు వంతెనలు పడిపోయాయన్నారు. హెచ్చెల్సీ కాలువపై మొత్తం 51యుటిలు, వంతెనలు ఉన్నాయన్నారు. ఇందులో 21వంతెనలు ప్రమాదకర స్థితికి చేరాయన్నారు. కూలడానికి సిద్ధంగా ఉన్న వంతెనలను పునర్నిర్మించాలని అధికారులు పదే,పదే ప్రతిపాదనలు పంపినా, ప్రభుత్వాన్ని హెచ్చరించినా ఫలితం లేకపోయిందన్నారు. రూ.20కోట్ల నిధులు అవసరమని ప్రతిపాదించినా, ప్రభుత్వం ఒక్క రూపాయి ఽకూడా మంజూరు చేయలేదన్నారు. మంగళవారం కణేకల్లు-గంగలాపురం వంతెన కూలిపోతే ఎమ్మెల్యే కాపు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టడం మానేసి, తనపై నిందలు వేయడాన్ని కాలవ తీవ్రంగా తప్పుబట్టారు. రచ్చుమర్రి ఇసుక రిచ్ నుండి కాపు ఆధ్వర్యంలో పెద్ద పెద్ద టిప్పర్లు అక్రమంగా వంతెనపై తిప్పడం వల్లే వంతెన నిలువునా కూలిపోయిందన్నారు. అనేకసార్లు గ్రామ స్థులు అడ్డుకున్న విషయాన్ని మర్చిపోయావా అని కాపును నిలదీశారు. ఎమ్మెల్యే ఇసుక దందా నియో జకవర్గంలో రోడ్లను పాడుచేస్తూ, వంతెనలను కూలడానికి కారణ మవుతోందన్నారు. గతంలో హెచ్చెల్సీ వాటాకింద కేవలం 16టిఎంసిల నిరందినా నియోజ కవర్గంలో బ్రహ్మాండంగా పంటలు పండించిన చరిత్ర తనదేనన్నారు. రాయ దుర్గం నియోజక వర్గానికి కేటాయించిన సాగునీ టిని సక్రమంగా విడుదల చేయించ లేని అసమర్థ చరిత్ర కాపు దని దుయ్యబట్టారు. తన అక్ర మాలను,అసమర్థతను కప్పిపు చ్చుకోవ డానికి దొంగ సాక్షిని అడ్డుపెట్టుకుని తప్పుడు వార్తలు రాయిం చడం తప్ప రాయదుర్గానికి ఉపయోగపడే ఒక్క మంచి పనైనా చేశాడా అని కాపును నిలదీశారు. అధికారులు వెంటనే స్పందించి ప్రమాదకర స్థితిలో ఉ న్న వంతెనలకు నిధులు సత్వరం విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హెచ్చెల్సీ ఆయకట్టు కింద వేసిన పత్తి, మిర్చి, జొన్న పంటలఉ పూర్తిగా చేతికొచ్చే వరకు ఆయకట్టుకు నీటిని సక్రమంగా సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేఖర్ల సమావేశంలో టిడిపి మండల కన్వీనర్ బలరాంరెడ్డి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేశులు, టిడిపి సీని యర్ నాయకులు అప్పారావు, కొత్తపల్లి తిమ్మరాజు,పయ్యావుల అనిల్, నవిన్, సంగప్ప, మజ్జిగ నాగరాజు, మాజీ డైరెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ

# ఇంటింటా సంక్షేమ పథకాలు - ఎమ్మెల్యే వైవిఆర్

గుత్తి, నవంబర్ 21 ప్రభాతవార్త
జగనన్న నాయకత్వంలో వైకాపా ప్రభుత్వం ఇంటింటా సంక్షేమ పథకాలు అమలు చేసి వారి అభివృద్ధికి పాటుపడుతోందని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 5,6 వార్డుల్లో బుధవారం మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్‌చైర్మన్లు వరలక్ష్మియాదవ్, పద్మల తారెడ్డి, ఎంపిపి విశాలాక్ష్మి, గుంతకల్లు వైస్‌చైర్మన్ నైరుతిరెడ్డి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మంజునాథ్‌రెడ్డిలతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ఆరా తీశారు. మరోదఫా జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రజల వినతి మేరకు మురుగుకాలువలను పరిశీలించిన ఎమ్మెల్యే సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే పలువు రికి ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు, మార్కెట్ యార్డుచైర్మన్ సునీలా యా దవ్, వైకాపా ఇన్‌చార్జ్ శ్రీని వాసరెడ్డి, వైకాపా కన్వీనరు హు సేన్ పీరా, గోవర్ధన్‌రెడ్డి, కౌన్సి లర్లు ఖాజా ఖాన్, రాజేశ్వరి, జిల్లా నాయకులు రాజ్‌కు మార్‌రెడ్డి, క్రషర్ మధుసూదన్‌రెడ్డి, పివి రంగారెడ్డి, గురు ప్రసాద్‌యాదవ్, రమేష్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, మల్ల య్యయా దవ్, డిష్ అన్వర్, బేడల వెంకట రాముడు, జీపు రమణ, రామాంజి, తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే వైవిఆర్ ప్రచారం చేస్తున్న దృశ్యం

# సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న రాష్ట్రపతి










( మొదటి పేజీ తరువాయి )
తహశీల్దార్ నవీన్ తదితరులు రాష్ట్రపతికి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అక్కడి నుండి ప్రత్యేక కాన్వాయ్‌లో ప్రశాంతి నిలయం చేరుకున్న రాష్ట్రపతి నేరుగా సాయికుల్వంత్ సభామందిరంకు చేరుకున్నారు. అక్కడ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ దంపతులు, సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు ప్రత్యేకంగా రాష్ట్రపతికి పుష్పగుచ్చాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్రపతి సత్యసాయి మహాసమాధిని ప్రత్యేకంగా దర్శించుకొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు సైతం బాబా మహాసమాధికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అలాగే కార్యక్రమాలు ముగి సిన అనంతరం సాయంత్రి 05:16 గంటలకు సత్యసాయి విమానాశ్రయం నుండి రాష్ట్ర పతి ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు. రాష్ట్రపతికి గరవ్నర్‌తో పాటు ప్రజాప్రతినిధులు, కలెక్టర్, ఎస్‌పి, ఆయా శాఖల అధికారులు వెంట వచ్చి వీడ్కోలు పలికారు.

# ఆకట్టుకున్న 'దివ్యప్రేమ' నాటకం

పుట్టపర్తిరూరల్, నవంబర్ 22, ప్రభాతవార్త
సత్యసాయి బాబా జయంతి ఉత్సవాల్లో భాగంగా సాయికుల్వంత్ సభామండపంలో నిర్వహించిన 'దివ్యప్రేమ' నాటకం సాయిభక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ నాటకంలో సత్యసాయి ఉన్నత విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొని రామకథారసవాహిని అంశంపై రామాయణంలో శ్రీరాముడు, అరణ్యవాసాలకు వెళ్ళే సన్నివేశాలను ప్రదర్శించారు.
ఈ నాటికలో విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు భక్తులను ఎంతగానో ఆకట్టు కున్నాయి. అనంరతం విద్యార్థులు భక్తిగీతాలు ఆలపించారు.





దివ్యప్రేమ నాటికలోని పలు దృశ్యాలు

# అడ్డగోలు మాటలు మాని బహిరంగ చర్చకు సిద్ధమా..?
## - టిడిపి ప్రభుత్వ హయాంలోనే రోడ్ల మ ంజూరు - దొంగ ఎ వరో.. దొర ఎవరో త్వరలోనే తేలుతుంది
## - రెడ్డి సామాజిక వర్గంను మోసం చేసిన ఘనత స్థానిక ప్రజా ప్రతినిధిదే..- అభివృద్ధి మీద అనేక రకాలుగా అపద్దాలు - ఎమ్మెల్యే సిద్దిరెడ్డిపై ధ్వజమెత్తిన కందికుంట

కదిరి, నవంబర్ 22 ప్రభాతవార్త
నియోజకవర్గంలో ఎవరి పాలనలో అభివృద్ధి జరిగిందో ప్రజలకు భాగా తెలుసని దీనిపై అడ్డగోలు మాటలు మాని బహిరంగ చర్చకు సిద్దమా అని ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డికి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సవాల్ విసిరారు. బుధవారం పట్టణ ంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లా డుతూ.. అభివృద్ధి మీద అధికార పార్టీకి చెందిన ప్రజా ర్పతినిధి అనేక ర కాలుగా అపద్దాలు చెబుతూ ప్రజలను, సొంత పార్టీ కార్యకర్తలను మోసం చేయాలన్న ఆలోచనతోనే పదేపదే అభివృద్ధి పేరు మీద నాటకాలు ఆడుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే మాట్లాడే అపద్దాలకు సాక్షాలతో సహా తెలియజేస్తున్నామని చంద్రబాబును మాట్లాడే స్థాయి మీకు ఉందా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో మంజూరు అయిన పనులను చేపట్టారే తప్పా వైకాపా ప్రభుత్వం నుంచి తెచ్చిన నిధులతో ఎక్కడైనా పనులు చేపట్టారా అడ్డగోలుగా మాట్లాడటం తగదన్నారు. ఈ మనిషికి సిగ్గు ఉండా లని ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డి మొదలు పెడితే స్థానిక ప్రజా ర్పతినిధి, ఆ పార్టీ నాయకులు అపద్దాలు చెబుతూ బ్రతుకుతున్న పరిస్థితులు ఉన్నా యని దుయ్యబట్టారు. రాష్ట్ర విభజన చట్టంలో భాగంగా గత ప్రభుత్వ హయాంలో అప్పటోల పంచాయితీ రాజ్‌శాఖ మంత్రిగా ఉన్న నారాలోకేస్ చొరవతో మారు మూల గ్రామాలకు సైతం రహదారులు కల్పించాలన్న సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా 4,234 కోట్ల రూపాయలకు జీవో ఇవ్వడం జరిగిందన్నారు. 2018లో అగ్రిమెంట్ అయిందని, అప్పటికి ఎమ్మెల్యే ఉ న్నాడా, వైసీపీ ప్రభుత్వం ఉందా అని ప్రశ్నించారు. 2019 మార్చిలో గ్రౌని డింగ్ కాపీలు వచ్చాయని, నియోజకవర్గంలో 90.40 కోట్ల రూపా యలు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. 56 పనులకు నిధులు కేటాయి ంచార న్నారు. నీకు దమ్ముధైర్యం ఉంటే అడ్డగోలుగా దొంగలుగా మాట్లాడటం కాదు బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఎన్నికల్లో గెలవగానే నియోజ కవర్గ వర్గ అభివృద్ధి ముసుగులో కాంట్రాక్టర్లను బెదిరించి ఆ వర్కులను చేసుకున్నావని ఆ కంకర మిషన్ ఎక్కడి నుంచి వచ్చిందో, ఏ రకంగా ప్రార ంభించారో అందరికీ తెలిసిన విషయమన్నారు. ఊరికి పరిశ్రమలు రావా లనే ఆలోచనతో గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మా పార్టీ వారు అభ్యంతరం తెలిపినా లెటర్ ఇచ్చానని గుర్తు చేశారు. తదుపరి మీరు చేసింది ఏమిటని పత్రికలస్తులను బెదిరించి పక్కనే ఉన్న భూమిని లాక్కున్నారని విమర్శలు గుప్పించారు. 100 రోజుల సమయం ఉంది. మేము తీసుకునే చర్యలకు సమాధానం తెలిపితే.. దొంగ ఎవరో.. దొర ఎవరో.. తేలిపోతుందని అన్నారు. ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా గత టిడిపి హయాంలో చేసిన కా ర్యక్ర మాలు వివరిస్తున్నా.. అగ్రి మెంట్, టెండర్ పేజీలతో తేల పడానికి సిద్దంగా ఉన్నామని తెలి పారు. కులం, మతం పేరు మీద అవసరాన్ని గడుపుకుని రాజకీ యాలు చేసి డబ్బు సంపాదించు కోవడానికి నాయ ుకుల ఎత్తుగడలో భాగం గా అపద్దాలు చెబుతున్న నాయకులు ఎవరో ప్రజల ను మభ్య పెట్టాలని సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలను మోసం చేయడానికి మళ్లీ ఒక అవకాశం ఇవ్వాలని ఆలోచనతో ఎవరు ఉన్నారో తేట తెల్లం అవుతోందన్నారు. వచ్చే వారం రోజులపాటు కార్యచరణ ఏర్పాటు చేసుకుని ఎవరి హయాంలో అ భివృద్ధి జరిగిందో ప్రజల్లోకి వె ళ్లి చర్చిస్తామన్నారు. రెడ్డి సామాజిక వర్గంకు విజ్ఞప్తి చేస్తున్నా.. సామాజిక వర్గానికి అవకాశం రావాలని కోరుకోవడం తప్పు కాదు, ఇలాంటి మోసగాడి వ్యక్తులకు అవకాశం ఇవ్వడం తప్పు. వలస వచ్చాడని, మనస్సు లో పెట్టుకో కుండా అవకాశం ఇచ్చారు. మిమ్మల్ని మోసం చేయడమే కాదు నియోజక వర్గంలో వైసీపీని మోసం చేస్తున్నాడని ఆరోపణ చేస్తున్నారు. అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత ఎమ్మెల్యేకు లేదని, టిడిపి ప్రభుత్వ హయాంలోనే 95 కోట్లు రూపాయలు తీసుకొచ్చామని, కుండ బద్దలు కొట్టినట్లు తెలుపుతున్నామని మీకు దమ్ముదర ్యం ఉంటే ఈ విషయంపై మాట్లాడాలని సవాల్ విసిరారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎంత వరకు మిగులు తీసుకొచ్చి పనులు చేపట్టావో ఎక్కడైనా చూపించగలవా అని ప్రశ్నించారు. ఈ కార ్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అద్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిడిపి నియోకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్

# సీమ ప్రాంతం బాగా వెనుకబడిన ప్రాంతం
## - సమస్యలను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము దృష్టికి

అనంతపురం, నవంబర్ 22 ప్రభాతవార్త బ్యూరో
భారతదేశంలోనే రాయలసీమ ప్రాంతం బాగా వెనుకబడిన ప్రాంతం. నిరంతరం కరువు కాటకాలతో ఈ ప్రాంత ప్రజలు జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంత ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ..ఈ ప్రాంత ప్రజల బాగోగుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగు దిశా నిర్దేశం చేయవలెనని కోరుతున్నామన్నారు. గత 20 సంవత్సరాలలో ఎన్నడూ లేనంత దుర్భర క్షామ పరిస్థితులు ప్రస్తుతం రాయలసీమలో నెలకొన్నాయి. రెండు దశాబ్దాల క్రితం నమోదైన అత్యల్ప వర్షపాతం ఈ ఏడాది నమోదైందన్నారు. ఖరీఫ్, రబి సీజన్‌లో వర్షాభావ పరిస్థితుల వలన లక్షలాది ఎకరాల భూములు బీళ్లుగా ఉన్నాయన్నారు. వర్షం రాకపోవడంతో రైతులు పెట్టిన వందల కోట్ల పెట్టు బడులు నేలపాలయ్యాయన్నారు. కరువు రైతులను ఆదుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశగా చర్యలు తీసుకోవడంలో విఫలమ య్యాయి. కరువు మండలాలుగా ప్రకటించడంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. అరకొర వర్షానికి ఎక్కడన్నా విత్తినా అవి కూడా ఎండిపోయాయి. అనేక ప్రాంతాల్లో భూ గర్భ జలాలు అడుగంటుతున్నాయి. వేలాది గ్రామాల్లో త్రాగునీటి సమస్య కూడా ఉత్పన్నమవుతోంది. గ్రామాల్లో ఉపాధి లేక ప్రజలు వలసలు పోతున్నారు. రైతుల ఆత్మహత్యలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. తమరికి మనవి చేయడమేమనగా రాయలసీమ ప్రాంత రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారం కోసం, సత్వర చర్యలను తీసుకొనేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగు ఆదేశాలివ్వాలని కోరు చు న్నా ను. జరిగిన నష్టాన్ని అంచనా వేయు టకు కేంద్ర అధికారి బృందాన్ని వెం టనే ఈ ప్రాంతం లో పర్యటించే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని కోరుచున్నామన్నారు. సీమ ప్రాంతాన్నంతా కరువు ప్రాంతంగా ప్రకటింప చే యాలని రైతులను ఆదుకో వడానికి నిధులను మంజూరు చేయాలని కోరు చున్నాను. ప్రజలకు ఉపాధి కల్పించి వలసలను అరికట్టాలని కోరు చున్నా నన్నారు. అలాగే సీమ సాగునీటి ప్రాజెక్టులకు ఇబ్బందిగా మారే కృష్ణా నదీ జలాల నీటి వాటాలపై పున:సమీక్ష చేయాలనే కేంద్ర నిర్ణయాన్ని వెనుక్కు తీసుకునే విధంగా తగు ఆదేశాలి వ్వాలని కోరుచున్నాను. కర్ణాటక రాష్ట్రంలో తుంగభద్ర ప్రాజెక్టు ఎగువ బాగాన కట్టాలను కుంటున్న ప్రాజెక్టులను ఆపివేయించాలని మనవి చేయుచున్నాను. రాయలసీమ ప్రాంత ప్రజల కష్టాలను రూపు మాపడానికి మీరు తీసుకొనే ప్రతి చర్య కోసం ఈ ప్రాంత ర్పజలు వేయికళ్లతో ఎదురు చూస్తున్నారని ఎమ్మెల్సీ బూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు.



రాష్ట్రపతికి సమస్యలను వివరిస్తున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి

# బెదిరింపులను ఉపేక్షించవద్దు - ఎంఎల్‌సి ఇక్బాల్

హిందూపురం, నవంబర్ 22 ప్రభాతవార్త
హిందూపురం నియోజకవర్గంలో ప్రస్తుతం వైసిపి కార్యకర్తలను, అధికారులను బెదిరింపులకు గురిచేస్తున్నారని పరోక్షంగా పార్టీ ఇన్‌చార్జ్‌ను ఉద్దేశించి ఆరోపిస్తూ అలాంటి వాటిని ఉపేక్షించవద్దని ఎంఎల్‌సి ఇక్బాల్ పేర్కొన్నారు. పుట్టపర్తిలో శ్రీసత్యసాయిబాబా జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు బుధవారం ఆయన బెంగుళూరు విమానాశ్రయం నుండి రోడ్డు మార్గంలో వెళుతూ బాగేపల్లి టోల్‌గేట్ వద్ద ఎంఎల్‌సి వర్గీయులు ఆయనకు స్వాగతం పలికారు. అక్కడి నుండి పుట్టపర్తికి వెళ్లి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం తిరిగి చిలమత్తూరుకు వచ్చారు. మండల జెడ్‌పిటిసి అనూష మామ నాగరాజుయాదవ్ నివాసానికి వెళ్లి తేనీటి విందు స్వీకరించారు. అదేవిధంగా హిందూపురం పట్టణంలో పార్టీ సీనియర్ నేత కొండూరు వేణుగోపాల్‌రెడ్డి నివాసంలో మీడియాతో మాట్లాడారు. బెంగుళూరుకు చెందిన బాబురెడ్డి అనే వ్యక్తి ఎవరు ఇక్కడ పెత్తనం చేయడానికి అంటూ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తలను ఒత్తిడికి గురిచేస్తున్నాడని ఈ రోజు తాను హిందూపురంకు వస్తుంటే ఎవరూ హాజరుకావద్దని ఆయన ఒత్తిడి చేసినట్లు తెలిసిందన్నారు. చిలమత్తూరు మండలంలో ఎంపిపి పురుషోత్తంరెడ్డి గతంలో చెప్పిన మేరకు పదవి నుండి వైదొలిగి మరొకరికి ఆ పదవి ఇవ్వాల్సి వుందన్నారు. అయితే ఇది నెరవే రలేదని దీనిపై పార్టీ అధి ష్టానం దృష్టికి తీసుకెళతానన్నారు. రానున ్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఎదుర్కొని వైసిపి అభ్యర్థి ఇక్కడ గెలుపొందే అవకాశాలపై ఆయన స్పందిస్తూ ప్రస్తుతం పరి స్థితులు దారుణంగా వున్నాయ న్నారు. అంతకుముందు బాగేపల్లిలో మీడి యాతో మాట్లాడిన ఇక్బా ల్ తనపై అభిమానంతో కార్య కర్తలు వచ్చారన్నారు. తాను పార్టీ టికెట్ కోసం రేస్‌లో లేనని అధిష్టానం నిర్ణయించి దీపికమ్మకు టికెట్ ఇస్తే అందరూ పనిచేస్తారన్నారు. ఆ తరువాత హిందూపురం మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ శ్రీనివాసులు నివాసానికి వెళ్లారు. అదేవిధంగా లతీఫ్‌సేట్, సలీం నివాసాలకు వెళ్ళారు. ఈ కార్యక్రమాల్లో పలువురు నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.


ఎంఎల్‌సిని సన్మానిస్తున్న కొండూరు వేణు

# వాలెంటీర్లకు తోడుగా నిలుస్తాం
## - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, నవంబర్ 22 ప్రభాతవార్త
వాలెంటీర్లతోపాటు వారి కుటుంబీకులకు అన్ని వేళలా తోడుగా నిలుస్తామని, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలో 42వ సచివాల యంలో వాలెంటీర్‌గా పని చేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన జహరాబి మృతుని కుటుంబ సభ్యులకు రూ.5లక్షల చెక్కును ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి బుధవారం పంపిణీ చేశారు. శారద నగర్‌లోని సచివాలయంలో మృతురాలి కుటుంబీకులకు చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చిన్న వస్సులోనే వాలెంటీర్ జహరా బి అనారోగ్యంతో మృతిచెందడం బాధాకర మన్నారు. మృతురాలి కుటుంబాన్ని ఆదుకోవాలన్న సంకల్పంతో ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సీఎం సానుకూలంగా స్పందించి రూ.5 లక్షలు మంజూరు చేశారని ఎమ్మెల్యే అనంత పేర్కొన్నారు. వారి కుటుంబీ కులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా బాధితురాలి కుటుంబీకులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్ర మంలో స్థానిక కార్పొరేటర్ హరిత, వైఎస్ఆర్‌సిపి నాయకులు జయరామ్‌నాయుడు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.


మృతురాలి కుటుంబీకులకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే అనంత

# నేమకల్లు శ్రీ ఆంజినేయస్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి.

బొమ్మనహాళ్, నవంబర్ 22 ప్రభాతవార్త:
మండలంలోని నేమకల్లు గ్రామంలో వెలసిన శ్రీ ఆంజినేయస్వామి వారిని బుధవారం జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి దర్శించుకున్నారు. శ్రీ ఆంజినేయస్వామివారి సన్నిధికి చేరుకున్న జిల్లా కలెక్టర్‌కి ఆయల పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం ఫలికారు. అనంతరం స్వామి వారికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం ఆయల పూజారులు తీర్థప్రసాదాలు, శ్రీ ఆంజినేయస్వామివారి చిత్రపటంను జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిఎస్పీ హేమంతకుమార్, తహాసీల్దార్ శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ గోవర్ధన్, పిఆర్‌ఏఈ ధనుంజయ్, సర్పంచ్ రమేష్, ఎంపిటిసి చిక్కన్న, మండల వైస్ ప్రసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.


స్వామివారిని దర్శించుకుంటున్న జిల్లా కలెక్టర్ తదితరులు.

# లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టుబడ్డ సబ్ రిజిస్ట్రార్


లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సబ్‌రిజిస్ట్రార్ శ్రీనివాస నాయక్(ఫైల్‌ఫోటో)


వివరాలు వెల్లడిస్తున్న ఎసిబి డిఎస్‌పి వెంకటాద్రి

బుక్కపట్నం రూరల్,నవంబర్ 22, ప్రభాతవార్త
బుక్కపట్నంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఎసిబి అధికారులు చేసిన మెరుపు దాడిలో రూ.10వేలు లంచం తీసుకుంటూ సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాస్ నాయక్, డాక్యుమెంటర్ రైటర్ శ్రీహరితోపాటు రెడ్‌హ్యా ండెడ్‌గా పట్టుబడ్డారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఎసిబి డిఎస్‌పి వెంకటాద్రి వెల్లడించారు. ఇద్దరు అన్నదమ్ముకు చెందని వారసత్వ ఆస్తిని భాగస్వామ్యం చేసుకునే విషయంలో గతంలో రూ.30 వేలు తీసుకున్న సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాస నాయక్, మరో రూ.20వేలు చెల్లించాలని డాక్యుమెంట్ వ్రైటర్ శ్రీహరిద్వారా ఈ నెల 16వ తేదిన బాధితులపై ఒత్తిడి తీసుకొస్తుండడంతో బాధితులు ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో బాధితుల నుండి రూ.10వేలు నగదు డాక్కుమెంట్ రైటర్ శ్రీహరితీసుకొని సబ్‌రిజిస్ట్రార్ శ్రీనివాసనాయక్‌కు ఇస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు తెలియజేశారు. ఈ కేసుకు సంబంధించి వారి మధ్య జరిగిన సంభాషణ, ఇతర ఆధారాలు తమవద్ద ఉన్నాయని, దీనిపై పూర్తీ స్థాయిలో దర్యాప్తు చేపడతామని ఆయన స్పష్టం చేశారు.